కర్నూలు | నంద్యాల
వార్త
22 ఆగస్టు 2025 శుక్రవారం పేజీలు 4

# ఇళ్ల నిర్మాణాలు.. వేగవంతం చేయాలి



**– జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల టెక్కె, 21 ఆగస్టు, ప్రభాతవార్త:**
హౌసింగ్ పథకం కింద జిల్లాలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. గురువారం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎంఐ ట్యాంకులు మరియు గ్రౌండ వాటర్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు మరియు అమలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టర్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టి పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు హౌసింగ్ అధికారులు పనిచేయాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నీటిని వృధా చేయకుండా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులన్నీ పూర్తి చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వర్షపు చుక్క వృధా కాకుండా భూమిలో ఇంకేటట్లు నీటి సంరక్షణ పనులు చేపట్టి గ్రౌండ్ వాటర్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని డ్రైనేజీ కాల్వలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి డ్రైనేజీ నీరు రోడ్లపైకి రాకుండా చూడాలని ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు.

## యూరియా అక్రమ రవాణాపై అధికారులు చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల టెక్కె, 21 ఆగస్టు, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లాకు మంజూరైన రాయితీ యూరియా ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్లలో యూరియా అక్రమ రవాణాపై గురువారం వ్యవసాయ శాఖ, పోలీసు, సివిల్ సప్లయ్, ఇండస్ట్రీస్, విజిలెన్స్ జేడీ, పశుసంవర్ధక శాఖ, పొల్యూషన్ బోర్డు అధికారులతో కలెక్టర్ జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రైతు బాగుంటే రాష్ట్రం, దేశం బాగుంటుందన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. రైతులు వేసే పంటలకు సరిపడే రాయితీ యూరియా వారికి అందించడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో కొందరు రైతులకిచ్చే రాయితీ యూరియాను దారి మళ్లించి ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యను నివారించేందుకు సంబంధిత అధికారులు అందరూ ప్రత్యేక చర్యలు తీసుకుఒని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాయితీ యూరియాను పంటపొలాలకు మాత్రమే వాడాలని పరిశ్రమలకు, ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని ఇలా చేయడం వల్ల రైతులకు యూరియా సమస్య తలెత్తే అవకాశం ఉందని ఇక నుంచి ఇలాంటి కార్యక్రమాలను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యూరియా అక్రమ రవాణా నివారణకు మండల స్థాయిలో ఒక టీం వేసి తనిఖీ చేసి రెండురోజులలో నివేదిక అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఎక్కడ కూడా యూరియా సమస్య తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు.



# కొలిచే వారికి.. కొంగు బంగారం..!

- 23 న శ్రీ గుంటిరంగ స్వామి రథోత్సవం
- దశాబ్ధాలుగా సాగుతున్న రథోత్సవం
- అధిక సంఖ్యలో హాజరు కానున్న భక్తులు
- జాతర సంధర్బంగా ఉచిత అన్నదాన కార్యక్రమం



**కొలిచే వారికి కొంగుబంగారం. కోరిన కోరిక తీర్చుతూ.. కులమతాలకు అతీతంగా పూజలందుకుంటున్న ప్రజల ఆరాధ్యదైవం శ్రీ గుంటిరంగ స్వామి రథోత్సవం 23వ తేదిన కన్నుల పండువగా జరుగనుంది. రథోత్సవానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల భక్తులే కాక చుట్టు పక్కల ప్రాంతాల నుండి వేలాధి భక్తులు తరలివస్తారు. శ్రీ గుంటిరంగ స్వామి జాతర ఇక్కడ ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరుగుతుండటం విశేషం.**



**ఎమ్మిగనూరు క్రైం ఆగస్టు 21, ప్రభాతవార్త:**
శ్రావణ మాసం చివరి శనివారం రోజున వెంకటాపురం కాలనీలో జరుపుకునే అత్యంత ప్రీతికరమైన ఉత్సవమే శ్రీ గుంటిరంగ స్వామి రథోత్సవం. రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడ ఊరి పెద్దలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. భజన కార్యక్రమాలు, యువత కోలాటం వంటి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటాయి.

**– శ్రావణమాసంలో..!**
ఏటా వచ్చే శ్రావణ మాసంలో వెంకటాపురం కాలనీ ఒక పేరు ప్రఖ్యాతను సంపాదించుకుంది. మొదటి శనివారం వెంకటాపురం కాలనీ నుండి దాదాపు 800మందికి పైగా భక్తులు తుంగభద్ర నదికి వెళ్లి నీటిని తీసుకువచ్చి స్వామి వారికి జలాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల ఊరికి మంచి జరగడమే కాకుండా ప్రతి రైతు తమ పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉంటారని నమ్మకం. అంతేకాక ఊరిలో వెలసిన దేవుళ్ల విగ్రహాలన్నింటికి జలాభిషేకం చేయడం జరుగుతుంది.

**– నాటి సర్దాపురంమే..నేటి వెంకటాపురం..!**
పూర్వ కాలంలో వెంకటాపురం కాలనీ ప్రజలు సర్దాపురం అనే ఒక గ్రామం ఉండేది. ఈ గ్రామంలో ప్రజలు నివసించే వారు. అయితే ఓ వృద్దురాలు రోజు కట్టెల కోసం ఆడవిలోకి వెళ్లేది. అయితే ఆడవిలో ఒక సర్పం తిరిగే అడుగుజాడలను పసికట్టింది. దీంతో రోజు ఆ సర్పం జాడలను చూసి వెనుతిరిగి వచ్చేది. ఒక రోజు కట్టెలు కొడుతున్న సమయంలో ఒక సర్పం ఒక కొండచాటుకు వెళ్లింది. వృద్దురాలు ఆ సర్పాన్ని వెంబడించి అక్కడ జరుగుతున్న సంఘటనను కళ్లతో చూసింది. ఒక బండరాయిపై శ్రీగుంటి రంగస్వామి నిద్రిస్తున్న సమయంలో ఆ సర్పం స్వామి వారికి నీడనిచ్చి సేదతీర్చేది. దీంతో వృద్దురాలు సర్దాపురం గ్రామ ప్రజలకు ఈ విషయం తెలియచేసింది. దీంతో ఊరి పెద్దలు స్వామి నిద్రించిన బండరాయిని గమనించగా స్వామి వారి ప్రతిరూపం కనపించింది. దీంతో సర్దాపురం గ్రామ ప్రజలంతా కలసి చందాలు వేసుకొని చిన్న దేవాలయం నిర్మించి ప్రతి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించేవారు. సర్దాపురం గ్రామ ప్రజలు ఊరి వదిలి స్వామి వారి చెంతకు చేరుకొని ఊరికి వెంకటాపురం అని నామకరణం చేశారు. అందుకే నాటి సర్దాపురం..నేడు వెంకటాపురంగా మారింది.

## జిల్లా పోలీసు కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా..!

**: రూ.83లక్షలు విలువ చేసే 508 సెల్‌పోన్ల రికవరీ**

**నంద్యాల టెక్కె, 21 ఆగస్టు, ప్రభాతవార్త:**
వివిధ రాష్ట్రాలనుండి నాల్గవ విడతలో రూ.83లక్షలకు పైగా విలువ చేసే 508సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం మొబైల్ రికవరీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అతి తక్కువ సమయంలో రూ.83,82,000 విలువ చేసే 508 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. మొబైల్ చోరీలపై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారని మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు 9121101107 నంబరుకు వాట్సాప్ యూప్ హాయ్ అని మెసేజ్ చేసినట్లయితే ఒక లింక్‌ను మీరు రిసీవ్ చేసుకుంటారన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి మీ వివరాలను, పోగొట్టుకున్న స్థలం, ఐఎంఈఐ-1,2 వివరాలు, ప్రస్తుతం మీరు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్ తదితర వివరాలు తెలపాలన్నారు. అలాగే ప్రతి ఒక్క మొబైల్ వినియోదారుడు సీఈఐఆర్ పోర్టల్ గురించి విధిగా తెలుసుకుని దానిలో కూడా ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు మీ మొబైల్‌ను తిరిగి తెప్పించి ఇవ్వగలరని ఎస్పీ తెలిపారు.




## పనుల అలసత్వం పై జీజీహెచ్ సూపరిండెంట్.. అసంతృప్తి..!



**కర్నూలు హాస్పిటల్ ఆగస్టు 21 ప్రభాతవార్త**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (జిజిహెచ్) బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఏపీఎంఎస్ ఐడీసీ ఈఈ చిరంజీవి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో నెఫ్రాలజీ, యూరాలజీ, న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్లలో రూ.45 లక్షల వ్యయంతో జరుగుతున్న మరమ్మతు మరియు అభివృద్ధి పనులు నాలుగు నెలలుగా కొనసాగుతున్నప్పటికీ ఇంకా పూర్తికాలేదు. ఈ పనుల ఆలస్యం పై డాక్టర్ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ –"రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ బాధ్యతలు వహించిన అధికారి శ్రీ కరీముల్లా ఎప్పుడు వేగంగా స్పందించి పనులను త్వరగా పూర్తి చేసేవారు. రోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నేను సూచనలు మాత్రమే చేశాను" అని తెలిపారు. అయితే ఈ సవరణాత్మక వ్యాఖ్యలకే ఈఈ చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "నా అనుభవం అంత వయసు లేని వ్యక్తి ముందు నన్ను అవమానిస్తారా?" అంటూ వ్యక్తిగత స్థాయిలో విమర్శలు చేశారు. కావాలనే పనులను ఆలస్యం చేస్తూ కక్షపూర్వక ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది వ్యాఖ్యానిస్తున్నారు. డాక్టర్ వెంకటేశ్వర్లు మాత్రం స్పష్టంచేస్తూ –"నేను ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు. రోగుల ఇబ్బందులను మాత్రమే దృష్టిలో పెట్టుకుని త్వరగా పనులు పూర్తి చేయాలని కోరాను. ఆపరేషన్ థియేటర్లు సిద్ధమైతే రోగులకు తక్షణం మెరుగైన సేవలు అందించగలుగుతాం" అని తెలిపారు. జిజిహెచ్‌లో నాలుగు నెలలుగా పనులు సాగి కూడా పూర్తి కాకపోవడం రోగులపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని పలువురు వైద్య వర్గాలు మధ్య చర్చించుకుంటున్నారు

# చిగలిలో ముగిసిన.. విద్యార్థుల అంత్యక్రియలు



**ఆస్పరి, ఆగష్టు 21, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిగలి గ్రామంలో ఈతకు వెళ్ళి నీటి కుంటలో మునిగి మృతి చెందిన ఆరు మంది విద్యార్థుల అంత్య క్రియలు గురువారం ముగిసాయి. మృతదేహాలకు పలువురు నివాళీలు అర్పించారు. విద్యార్థులతల్లిదండ్రులు విలపిస్తున్న తీరు వర్ణణాతీతం. గ్రామంలో ఏ తల్లిదండ్రులకు ఇలాంటి క్షోభ వద్దని మహిళలు భోరున విలపించారు. విద్యార్థుల మృతదేహాల పరామర్శకు వెళ్ళిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు గ్రామస్తులు, భంధువులను పట్టుకొరని రోధించిన తీరు హృదయాన్ని కలిచివేసింది. ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కపట్రాళ్ళ బొజ్జమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్‌పాల్, పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య, వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, కృష్ణమోహన్, జనసేన ఆదోని ఇన్‌చార్జ్ మల్లప్ప, జడ్పీటిసి దొర బాబు, ఎంపిపి సుంకరుమాదేవి, భర్త రామాంజనేయులు, ఏపి కురువ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, ఎంఈఓలు రాజేంద్రప్రసాద్, తిరుమలరావు, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు,, సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి రంగస్వామి, ఎమ్మార్పియస్ సంజప్ప, మండల స్థాయి అధికారులు, సర్పంచ్ జయమ్మ, ఎంపిటిసి రాధాకృష్ణ విద్యార్థుల మృత దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి వారి తల్లిదండ్రులను పరామర్శించి భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాట్లాడుతు చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. వారి కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భూమి కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మృతదేమాలకు వేరువేరుగా అంత్యక్రియలు నిర్వహించారు. ఎలాంటి సఘటనలు జరగకుండా సి.ఐ.గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసు భంధోబస్తు ఏర్పాటు చేశారు.





# గణేష్ ఉత్సవాలకు.. ప్రత్యేక చర్యలు

**: శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టం చర్యలు**




**కర్నూలు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**
వినాయక చవితి వేడుకలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఎలాంటి అవాచనీయ సంఘటన జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా పీస్ కమిటీల మీటింగ్లు ఏర్పాటు చేసి శాంతిభద్రతలు పరిరక్షించాలన్నారు. గురువారం ఎస్పీ విక్రాంత పాటిల్ జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహిరు. ఎస్పీ పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలలో ప్రతి సంవత్సరం లాగే అందరూ గట్టిగా పని చేయాలి. వినాయక విగ్రహాల అనుమతులకు విగ్రహ నిర్వహకులు పోలీసుస్టేషన్ లకు రావలిసిన అవసరం లేదు. వెబ్సైట్ లో వివరాలు పొందుపరిస్తే స్థానిక పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు. రోడ్డు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆగష్టు 27 వ తేది వినాయకచవితి పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఎలాంటి రుసుములూ చెల్లించాల్సి న అవసరం లేదన్నారు. స్థానిక పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న మండపాలకు



అనుమతులిస్తారన్నారు. పెద్ద వినాయక విగ్రహ మండపాల దగ్గర విగ్రహ నిర్వహకులు సిసి టివిలు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ పండగ రాబోతున్న సంధర్భంగా పీస్ కమిటి సభ్యులతో పీస్ కమిటి మీటింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కర్నూలులో సెప్టెంబర్ 4 న నిమజ్జనం ఉంటుందన్నారు. బందోబస్తులు సిద్ధం చేసుకోవాలన్నారు. కొత్త చట్టాల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి కేసు వివరాలను సిసిటిఎన్ ఎస్ లో డిజిటలైజేషన్ చేయాలన్నారు. ప్రతి సబ్ డివిజన్ కి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ టీమ్ లు, క్రైం స్పాట్ వాహనాలు త్వరలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాట్సప్ ద్వారా గాని, మెయిల్ ఐడి గాని, రిజిష్టర్ పోస్టు ద్వారా పోలీసులకు ఫిర్యాదులు వచ్చినప్పుడు తీవ్రమైనవి అయితే విచారించి కేసుల నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత పై హైకోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు తగ్గించే విధంగా డిజిటల్ సైన్ బోర్డ్సు, హోర్డింగ్స్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. రౌడీ షీటర్స్ ను , కిరాయి హంతకుల ను ప్రతి ఆదివారం పోలీసుస్టేషన్ లలో కౌన్సిలింగ్ చేయాలన్నారు. అటువంటి వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. గత 3 నెలలో పోలీసుస్టేషన్ లలో కౌన్సిలింగ్ కు హాజరు కాని రౌడీషీటర్ల వివరాలను ఖచ్చితంగా పై అధికారులకు తెలియజేయాలన్నారు. కార్డన్ సెర్చ్ లు, నాకా బందిలు, వాహనాల తనిఖీలు తరుచుగా ఖచ్చితంగా చేయాలన్నారు. ఎవరైన విధుల పట్ల అలసత్వం వహించి ఎద్దైనా జరిగితే భాద్యులైన పోలీసులను పోలీసుశాఖ డిస్మిస్ చేస్తుందన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత , భార్గవి, సిఐలు , ఎస్సైలు, పాల్గొన్నారు.

## వైభవంగా గూటుపల్లె పెద్దరాజుస్వామి ఉరుసు

**– స్వామిని దర్శించుకున్న డోన్, పత్తికొండ ఎమ్మెల్యేలు**



**బేతంచెర్ల, ఆగష్టు 21, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గూటుపల్లెలో కొలువైన శ్రీశ్రీశ్రీ సయ్యద్ సద్గురు పెద్దరాజు స్వామి దర్గా ఉరుసు గురువారం వైభవంగా జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దరి ్శంచుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పీఠాధిపతి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబులతో పాటు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం అర్ధరాత్రి గంధం సందర ్భంగా పలువురు వినూత్నమైన విన్యాసాలు చేయడం జరిగింది. భక్తుల రాకతో గూటుపల్లె పరిసర గ్రామాలన్ని జనసంద్రంగా మారాయి. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



## విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలి

**: జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా**



**క్రిష్ణగిరి, ఆగస్టు21, ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా అదికారులను హెచ్చరించారు. గురువారం రోజు క్రిష్ణగిరి మండలంలో పలు ప్రభుత్వ కార్యలయాలను, పాఠశాలలను, రైతుల పంటలను పరిశీలించారు. మోడల్‌స్కూల్ లో ఉపాధ్యాయుల పనితీరునుఅడిగితెలుసుకున్నారు. నాణ్యమైన బోధన ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందించే బోజనంను పరిశీలించారు. విద్యార్థుల కు బోజనంలో అందించే గుడ్డునుపరిశీలించారు. నాణ్యమైన బోజనం అందించాలన్నారు. ఏమైన అవకతవకలు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం హంద్రినీవా కాలువ లిప్టును పరిశీలించారు. నీటి ఉద్రుతి కాలువ నీటిమట్టం తదితర విషయాలను హెచ్.యన్.యస్ అదికారుల అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామసచివాలయంను తనీఖీ చేశారు. రికార్డునుపరిశీ లించారు. ప్రజలకు పనివేళల్లో అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం రైతుల పంట పోలాలను పరిశీలించారు. ఆముదం రైతులను ఈ క్రాప్ బుకింగ్ అధికారులు చేస్తున్నారా లేద అని అడిగి తెలుసుకున్నారు. రైతులు పంటలలో నానో యూరియా వాడాలని సూచించారు. పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాదించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మండల యం.పి.డి.ఓ మెహన్‌కుమార్, తహసీల్దార్ ప్రకాశ్‌బాబు, మండల పంచాయితిరాజ్ ఏ.ఇ జాకీర్‌హుస్సేన్, వ్యవసాయఅధికారి మహేంద్ర, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# వెల్దుర్తిలో అఖిలపక్షం అభ్యర్థన ర్యాలీ..

**- వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నాం..**
**- హాజరైన తెదేపా, బిజెపి, వైకాపా, సిపిఐ అనుబంధం, ఆర్యవైశ్య, గ్రామీణవైద్యుల సంఘం..**




**వెల్దుర్తి, ఆగస్టు21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని గురువారం అఖిలపక్షం అభ్యర్థన ర్యాలీ అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యసంఘం, గ్రామీణవైద్యుల సంఘం, చిన్నవ్యాపారస్తుల సంఘం నాయకులతో కలిసి నిర్వహించారు. తెదేపా కార్యాలయం నుంచి జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి, పొదుపుసంఘం మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. పాతబస్టాండ్‌లోని తెలుగుతల్లి వి గ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదోని వద్దు కర్నూలు ముద్దు అంటూ నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మకు జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, బోయినపల్లి గ్రామపెద్దలు కాంతారెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి, ఆర్యవైశ్యులు తిరివీధిరమేష్, వేముల శేషు, వాల్మీకి నాయకులు వెంకటనాయుడు, గ్రామీణవైద్యులు కెపి ఆచారి, ఎమ్మార్పీఎస్, చిన్నవ్యాపరస్తుల సంఘం రామాంజనేయులు, అనిల్, పొదుపు మహిళలతో కలిసి వినతిపత్రాలు అందజేశారు. వెల్దుర్తి మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, తెదేపా నాయకులు పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి, నర్సాపురం రాజేశ్వరరెడ్డి, రామక్రిష్ణఆచారి, బజారి, రామచంద్రనాయుడు, సూదేపల్లి రామాంజనేయులు, మైనారిటీ నాయకులు ఇబ్రహీం, ముల్లబషీర్, వెంకటనాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు బజారి, తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, సూర్యచంద్ర, రాఘవేంద్రగౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి కబడ్డీ పోటీల్లో ఎరిగేరి పాఠశాల జట్టు విజయం

**కౌతాళం రూరల్, ఆగస్టు21, ప్రభాతవార్త;**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని మున్సిపల్ స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన డివిజనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశల ఎరిగేరి జట్టు, జీఎస్ఆర్ ఆదోని జట్టుపై ఫైనల్‌లో ఘన విజయం సాధించినట్లు పీడీ రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 29న ఎమ్మెల్యే చేతులమీదుగా కప్పు బహూకరణ ఉంటుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేసిన పీడీని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో రావుస్ కళాశాల విద్యార్థులు జయబేరి



**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణములో డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో రావుస్ కళాశాల విద్యార్థులు జయబేరి మొగిచారు అని కళాశాల సి ఈ ఓ తిరుమల రెడ్డి సి ఓ ఓ సుజనా రెడ్డి విలేకరుల సమావేశం లో తెలియజేశారు. గురువారం ఈ సందర్భంగా కళాశాల సి ఈ ఓ తిరుమల రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ సెమిస్టర్ రెండు, నాలుగు ఫలితాలలో రావుస్ కళాశాల విద్యార్థులు టౌన్ టాపర్లుగా ప్రతిభా చాటారు అని అయన అన్నారు.రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాలలో ఎమ్మిగనూరు టౌన్ టాపరలుగా రావుస్ కళాశాల విద్యార్థులు నిలిచి నందు కు చాలా సంతోషం గా ఉన్నదని ఆయన తెలిపారు. రెండు వ, నాల్గవ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు కు కళాశాల ప్రినిసిపల్ ఇర్ఫాన్, వీరేష్, విజయ్ కుమార్, శృతి ప్రియా, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, గోరంట్ల, పాలరాజ్, నరసింహలు, నందిని, విజయ్ రాజ్, సంపత్, సంధ్య, సురేఖ, జ్యోతి, ధనుజయ్, గోవింద్ పోలోగోన్నారు.

## వికలాంగుల కంట కన్నీళ్లు కూడా.. ప్రభుత్వానికి కనిపించడం లేదా...

**- వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమారెడ్డి**



**మంత్రాలయం, ఆగస్టు21, ప్రభాతవార ;** వికలాంగుల కంట కన్నీళ్లు కూడా ఈ కూటమి ప్రభుత్వానికి కనిపంచకపోతే ఈ పాలన ఎవరికోసమని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమారెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుట్టుకతోనే వికలాంగులుగా ఉన్నా ప్రభుత్వ నిబంధధలకు అనుగుణణగా అన్ని అర్హతలు ఉన్నా జీవనాధారం ఒక్కటే వికలాంగుల పింఛన్ అయినా ప్రభుత్వానికి కనిపించడంలేదన్నారు. పూట గడవడం భారంగా భావించి వికలాంగులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. వికలాంగులకు అన్ని అర్హతలు ఉన్న వారిని కూడా తొలగించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గించుకునేందుకు యోచిస్తోందన్నారు. అధికార దాహంతోనే ప్రజలకు ఎన్నికల సమయంలో కల్లిబుల్లి హామీలను గుప్పించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాళ్లు లేవు.. కళ్లు లేవు జీవనాధారమే పింఛన్‌గా భావించిన వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. వికలాంగుల పింఛన్ తొలగించి ప్రభుత్వం సాధించింది ఏముందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తొలగించిన పింఛన్లను పున:రుద్ధరించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

**: ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి**
**ఆత్మకూరు, ఆగస్టు21, ప్రభాతవార్త :**



అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సద్దాం, రామ్ నాయక్, ఎపి అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మిదేవి, మంజుల అన్నారు. గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడిలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రాట్యూటి జీవోలో మార్పులు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్‌వాడిలకు వేతనాలు పెంచలేదన్నారు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదన్నారు. 42 రోజుల చారిత్రక సమ్మె సందర్భంగా 2024లో జులైలో వేతనాలు పెంచామని మినిట్స్ ఇచ్చారు. ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడి సెంటర్ నిర్వహనకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యాక్షులు రణదీర్, అంగన్‌వాడిలు ప్రమీలమ్మ, అరుణ, వాణి, సుజాత, కుమారిబాయి, మహేశ్వరి, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి



**పత్తికొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలలని ఎపిడివో కవితకు వినతి పత్రం అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫిర్యాదు దారులు మల్లేశ్వరమ్మ, తాగూరు మాట్లాడుతు టెక్నికల్ అసిస్టెంట్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, చట్టాలకు వ్యతిరేకంగా వ్యవమారిస్తు, అవినీతి అక్రమాలకు పాల్పడుతు బెదిరింపులకు పాల్పడుతున్నాడని వారు తెలిపారు. కావున వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వినాయక మండపాల వద్ద నిభంధనలు పాటించాలి

**తుగ్గలి, ఆగస్టు 21, ప్రభాతవార్త :**



తుగ్గలి, జొన్నగిరి పోలీసు స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ నెల 27న వినాయచవితి పండుగ సంధర్భంగా మండపాలలలో వినాయ విగ్రహాలు ఏర్పాటుకు తప్పని సరిగా శాంతిభద్రతల దృష్ట్యా పోలీసు నిభంధనలు పాటించాలని తుగ్గలి ఎస్సై బాలనరసింహులు, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలిపారు.గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు మండపాలు ఏర్పాటుకు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్‌సెట్ గణేష్‌ఉత్సవ్ నెట్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని నమోదు అయిన వాటిని పరిశీలించి సక్రమంగా ఉంటే అనుమతి ఇస్తామని తెలిపారు. అనుమతి ఇచ్చిన తరువాత విగ్రహా కమిటీ వారు ఆన్‌లైన్ నందు క్యూఆర్‌కోడడ్ ప్రింట్ తీసి మండల పాల వద్ద ఉంచాలన్నారు. అలాగే సిసి కెమరాలు, మండపం వద్ద రాత్రులందు కమిటీ నిర్వాహాలు ఉండాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. తప్పని సరిగా ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు సహాకరించాలని వారు తెలిపారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..



**నందికొట్కూరు, ఆగష్టు 21, ప్రభాతవార్త :** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మదార్‌బీ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహాసిల్దార్ బి.శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్ఆర్ఎస్‌రద్దు చేయాలి, మినీల జీవో ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రాటివిటి జీవోలో మార్పులు చేయాలని తదితర సమస్యలను పరిష్కారించాలని కోరారు. 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సంధర్భంగా 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని అయిన ఇంత వరకు అది అమలు చేయలేదన్నారు. వెంటనే అన్ని సమస్యలు పరిష్కారించాలని వారు కోరారు. నాయకులు పద్మావతి, లక్ష్మి, కీర్తి, చాంద్‌బీ, సత్యవతి పాల్గొన్నారు.

## డిఎల్‌పిఓ ఆకస్మిక తనిఖీలు



**తుగ్గలి, ఆగష్టు 21, ప్రభాతవార్త:** మండలంలోని గిరిగెట్ల, చెన్నంపల్లి గ్రామ పంచాయితీలను ఇన్‌చార్జ్ డిఎల్పిఓ రామచంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో గిరగెట్ల సచివాలయాన్ని సంధర్శించి అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్లను, క్యాజువల్ లీవ్ రికార్డులను పరిశీలించి అప్డేట్‌గా ఉంచాలని తెలిపారు. అలాగే ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంక్‌ను పరిశీలించి వెంటనే శుభ్రం చేయించాలని కార్యదర్శిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామం అంత పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి రోజు ఇంటి నుడి చెత్తను సేకరించుటకు రిక్షాలను పంపాలని తెలిపారు. అనంతరం చెన్నంపల్లి గ్రామంలో సచివాలయాన్ని తనికీ చేసి సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గ్రామ సమీపంలో ఉన్న పెద్ద చెరువులో పూర్తిగా నీరు నిండినందున అక్కడ చేపలు వదిలి వేలం వేయుటకు పంచాయితీ వారు ప్రతిపాదనలు పంపినందున చెరువు నీటి శాతం పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి కోడిగుడ్లు, పోషక పధార్థాలను చూచి కార్యకర్తలకు, ఆయాలకు సలహాలు సూచనలు చేశారు. డిప్యూటి ఎంపిడివో శ్రీహరి, పంచాయితీ కార్యదర్శి దేవేంద్ర, కార్తీక్ రంగనాథ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి

**పత్తికొండ, ఆగష్టు 21, ప్రభాతవార్త:**




ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దుచేయాలి, అంగన్వాడీల సమస్యలను పరిష్కారించాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏఐటియూసి ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపు మేరకు పట్టణంలోని చదువుల రామయ్య భవనం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించి అనంతరం సిడిపివోకు వినతి పత్రం అందజేశారు. ఏఐటియూసి జిల్లా నాయకులు ఎన్.కృష్ణయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కాంతమ్మ మాట్లాడుతు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్ఆర్ఎస్‌లను రద్దు చేయాలని, మినీ జీవోల ఇవ్వాలి, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం పని చేయలేమని మొదలగు డిమాండ్స్ పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నా చేయడం జరిగిందని వారు తెలిపారు. ఏఐటియూసి తాలుకా అధ్యక్ష కార్యదర్శిలు జి.నెట్టేకంఠయ్య, ఎం.రంగన్న, గుండుభాష, సుగుణమ్మ, తిరుపతమ్మ, ఉమాదేవి, ఈరమ్మ పాల్గొన్నారు.

## వేతనాలు పెంచి.. ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌ల భారాన్ని తొలగించాలి..




**కొత్తపల్లె, ఆగష్టు 21, ప్రభాతవార్తః** అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌ల భారాన్ని తొలగించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకురాలు నాగమణి, శ్రీదేవిలు డిమాండ్ చేశారు. గురువారం అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ దేశవ్యాప్తంగా చేపట్టిన బ్లాక్ డే నిరసనల సందర్భంగా మండల కేంద్రం కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీ కార్యకర్తలు నల్ల చీరలతో నిరసన తెలిపి తహశీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్ ఆర్ ఎస్ పోషణ ట్రాకర్ లాంటి వివిధ యాప్‌ల పేరుతో అంగన్‌వాడీలపై పనిభారాన్ని పెంచి మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. అంగన్‌వాడీలకు పది సంవత్సరాలుగా ఒక్కరూపాయ కూడ వేతనాలు పెంచకుండా అంగన్‌వాడీలతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీల సమస్యలన్ని మేం అధికారంలోకి వచ్చాక పరిస్కరిస్తామని చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల వేతనాలు పెంచడానికి నిధులు లేవనడం సరైంది కాదన్నారు. కనీస వేతం రూ.26 వేలు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ ఓషన్ ట్రాకర్ లాంటి యాప్‌భారాన్ని తొలగించాలని, సంక్షమ పథకాలు వర్తింప చేయాలని, గ్రాటూ్యటి జీవోను సవరించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఉమారాణికి అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వసంత లక్ష్మీదేవి, నాగమణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

**- ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి**
**ఆలూరు, ఆగస్టు21, ప్రభాతవార్త;**




అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి, అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలన్నారు. అలాగే 2024లో 42 రోజులు ఏకధాటిగా ధర్నా చేసి తమ సమస్యలు తీర్చాలని కోరగా అప్పుడు ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కరించలేదన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు సరిగా పనిచేయడం లేదని, ఫేస్ యాప్ చేయాలంటే ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లో ఫస్ యాప్‌కు సహకరించడం లేదన్నారు. వాటి స్థానంలో కొత్తవి ఇవ్వాలని డిమాండ్ చేశరు. రాబోయే రోజుల్లో మా సమస్యన్నింటినీ వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. మండలంలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ నాయకురాళ్లు జయశ్రీ, భారతి, సుజాత, వెంకటలక్ష్మి, పుష్పావతి, జయమ్మ పాల్గొన్నారు.

## దివ్యాంగుల పించన్లను తొలగించడం ధుర్మార్గం

**తుగ్గలి, ఆగష్టు 21, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పించన్లను తొలగించడం ధుర్మార్గమని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులపై ఏ మాత్రం కనికరం లేకుండా పించన్లను తీసివేసిందని, 100శాతం అర్హత ఉన్న కూడా కక్షకట్టి పించన్లను ఆపేశారని, అర్హత ఉన్న ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆపేశారని దివ్యాంగుల ఉసురు కూటమి ప్రభుత్వానికి తగులుతుందన్నారు. తొలగించిన వికలాంగుల పించన్లను పునర్దుద్దరించాలని లేని పక్షంలో వైకాపా ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి మంత్రాలయం, బెంగుళూరు రహదారులను 24 గంటల పాటు నిర్బంధిస్తామని ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ వర్కర్ల రాస్తారోకో..



**కొలిమిగుండ్ల, ఆగష్టు 21, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ సిఐటియు అనుబంధ సంస్థలు నిరసన రాస్తా రోకో నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దావీదు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని మీనిలను మెయిన్ వర్కర్లుగా గుర్తిస్తు జీవో ఇవ్వాలని యాప్‌లను ఒకే యాప్‌గా చేయాలని, ఎఫ్ఆర్ఎస్ ఇన్ అవుట్ రద్దుచేయాలని సెంటర్ నిర్వహణకు ట్యాబ్‌లు ఇవ్వాలని, పాత సెల్‌ఫోన్‌లు తీసివేసి కొత్త సెల్‌ఫోన్‌లు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీలు లక్ష్మీనరసమ్మ, భాగ్యలక్ష్మీ, రామేశ్వరీ, శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, సుజని, వసుంధర రాధ, సరిత, వరాలు పాల్గొనా న్నరు.

## నేషనల్ బేస్‌బాల్‌కు ఎంపికైన కెవిసుబ్బారెడ్డి కళాశాల విద్యార్థి

**ఆళ్లగడ్డ, ఆగష్టు 21, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డలోని కెవిసుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థి నరసింహా నేషనల్ బేస్‌బాల్‌కు క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. 21న మహారాష్ట్రలో జరగనున్న మీట్‌లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనాధ్ రెడ్డి తెలిపారు. విద్యార్థి మంచి ప్రతిభతో కళాశాలకు, విద్యార్థి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని ఆయన కోరారు.క్రీడలతో పాటు చదువు కూడ ముఖ్యమని ఆయన తెలిపారు.విద్యార్థిని నరసింహాను ప్రిన్సిపాల్ శ్రీనాధ్‌రెడ్డి అభినందించారు.

## కుట్టుమిషన్ల ద్వారా ఆర్థికంగా జీవనోపాధి పొందాలి

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ**

**దేవనకొండ, ఆగస్టు21, ప్రభాతవార్త;**



కుట్టుమిషన్ల ద్వారా మహిళలు ఆర్థికంగా జీవనోపాధి పొందాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ సూచించారు. గురువారం మండలంలోని జిల్లెడబుడకల, మాదాపురం, ఓబులాపురం, పి.కోటకొండ, చెల్లెలచెలిమల గ్రామాలకు చెందిన మహిళలకు 50 శాతం సబ్సిడీతో సుమారు 180 కుట్టు మిషన్లను అక్షిత స్వచ్ఛంద సంస్థ ద్వారా పంపిణీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్బంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అక్షిత ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, అక్షిత ఫౌండేషన్ చైర్మన్ రామాంజనేయులు, మహేష్, రంగడు పాల్గొన్నారు.

## పి.కోటకొండలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు...**

**దేవనకొండ, ఆగస్టు21, ప్రభాతవార్త;**



మండలంలోని పి.కోటకొండలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరాంబావి దగ్గర శ్రీకృష్ణ భగవాన్ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం పల్లకిలో ఊరేగించారు. మంగళవాయిధ్యాల నడుమ, చిన్నారులు, పెద్దలు, యువకులు కోలాటాలు వేస్తూ ముందుకు సాగారు. భక్తుల కృష్ణ నామంతో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. శ్రీ లక్ష్మి కౌలుట్ల చెన్నకేశవస్వామి దేవస్థానం ఆలయ మాజీ చైర్మన్ ఆర్.హనుమంతరెడ్డి, పెద్దలు ఎం.హనుమంతరెడ్డి, ఆర్.విష్ణువర్ధన్‌రెడ్డి, వల్లే వెంకటేష్, ప్రభోదానందసేవా సమితి సభ్యులు మూగి రంగస్వామి, ముచ్చు హరిదాస్, కె.రామంజిని, బి.శేఖర్, జి.రామానాయుడు, కె.రామకృష్ణ, సి.రాముడు, బి.కృష్ణ, ముచ్చు రంగస్వామి, భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వెన్యూ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల నిరసన

**ఆలూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

అంగన్‌వాడీల వేతనాలు పెంపు, ఐఆర్ఎస్ రద్దు, మినీల జిఓ ఇవ్వాలని కోరడంతో పాటు సంక్షేమపథకాలు అమలు, గ్రాట్యుటీ జిఓలో మార్పులు చేయాలని కోరుతూ గురువారం ఆలూరులో రెవెన్యూ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి ఆధవర్యంలో అంగన్‌వాడీవర్కర్స్ మండల కమిటీ ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం 2024 నుంచి వేతనాలు పెంచలేదన్నారు. 42రోజుల సమ్మెలో 2024లో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చి అమలు మరిచారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చిన ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో సెంటరు నిర్వహణకు 5జి నెట్ ఇవ్వాలని డిమాండు చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ యూనియన్స్‌ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండు చేశారు.

## ఏవో గా కౌసల్య బాధ్యతలు స్వీకరణ - ఎంపీపీ శ్రీవిద్య ను కలిసిన ఏవో

**పెద్దకడబూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**



మండల పరిషత్ ఏవో గా కౌసల్య గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరము ఎంపీపీ శ్రీవిద్య దంపతులు శ్రీవిద్య రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రమోషన్ పై పెద్దకడబూరు మండలానికి ఏవోగా రావడం జరిగింది అన్నారు. ఉద్యోగులందరినీ కలుపుకొని మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్నారు గ్రామాల్లో ఈ ప్రజలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎంపీపీ సహకారంతో వాటిని పరిష్కరిస్తామన్నారు. సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## నల్లదస్తులతో అంగన్‌వాడీల నిరసన

**- పనిభారం తగ్గించాలని తహాశీల్దార్‌కు వినతి**
**పాములపాడు రూరల్, ఆగష్టు 21, ప్రభాతవార్తః**



పాములపాడు మండల కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపి తహాశీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు శివలక్ష్మిలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ పనిభారంపై అన్ని రాష్ట్రాల్లో టీచర్లు నల్లదస్తులతో నిరసన తెలుపుతున్న కార్యక్రమంలో భాగంగా ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అంగన్‌వాడీలకు సెంట్రల్, రాష్ట్ర యాప్‌లను పెట్టకుండా ఒకటే యాప్‌తో పనిచేయించాలని వారు డిమాండ్ చేశారు. సు ప్రీంకోర్టు గైడ్‌లైన్ ప్రకారం రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుని పల్లకి సేవ

**కోవెలకుంట్ల, ఆగస్టు 21,ప్రభాతవార్త :**



కోవెలకుంట్ల పట్టణంలో శ్రీకృష్ణుని పతిమ పల్లకీలో ఘనంగా ఊరేగించారు. పట్టణంలో ఈ నెల 16వ తేదిన కృష్ణాష్టిమి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక కమిటి అద్యక్షలు డాక్టరు జనార్దన్ అద్వర్యంలో శ్రీకృష్ణుని ప్రతిమ స్థానిక జిసిఅర్ క్లాంపెక్లు అవరణములో ఏర్నాట్లు చేశారు అనంతరము 6 రోజుల పాటు ఉదయం సాయంత్రము స్వామికి జ్ఞానరీత్యా భగవద్గీత శ్లోక పారాయణము చేస్తు పూజలు చేశారు అనంతము గురువారము కమిటి సారర్థ్యములో పల్లలోకి కృష్ణుని ప్రతిమను ఊరేగించారు. ఈఊరేగింపు పాండుగరంగ స్వామి వీదుల గుండా వెళ్లి సంత మార్కెట్,యస్‌బిఐ రోడ్డు మీదుగా అర్టిసి బస్టాండు రోడ్డు బనగానపల్లెరోడ్డు మీదుగా సాగి తిరిగి జిసిఅర్ కాంప్లెక్సులోకి చేరుకుంది.

# కూటమి ప్రభుత్వంపై అభ్యర్థుల ఆందోళనలు..!

**: వైస్ ఛైర్మన్ నజీర్ అహమ్మద్**



**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మెగా డీఎస్సీ పేరుతో కూటమి ప్రభుత్వం చేపట్టిన నియమాకాల ప్రక్రియలో అనేక లోపాలు, పారదర్శకత లోపం స్పష్టంగా బయటపడు తున్నాయని ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ ఛైర్మన్, వైసిపి పార్టీ యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్ తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు గురువారం మునిసిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా డీఎస్సీ పరీక్షల అనంతరం మెరిట్ లిస్ట్, కేటగిరి వారి కటాఫ్ మార్కులు ప్రకటించడం సర్వసాధారణం. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వం ఇప్పటి వరకు మెరిట్ లిస్ట్‌ను ప్రకటించకపోవడం, కటాఫ్ వివరాలు దాచిపెట్టడం వల్ల అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. అదేవిధంగా 60వేల మంది అభ్యర్థులు టెట్ మార్కులు తప్పుగా నమోదు చేశామంటూ దరఖాస్తు చేసుకున్నారని ప్రభుత్వం చెప్పడం అసత్యం అని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారని వివరించారు. ఇంకా టెట్ క్వాలిఫై కాని అభ్యర్థులకు మార్కుల సవరణకు అవకాశం ఇవ్వడం నియమాక ప్రక్రియలో విశ్వసనీయత కోల్పోయే పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. దీంతో కొన్ని కీలకమైన డిమాండ్లను తెలుపుతూ.. వెంటనే జిల్లా మరియు సబ్జెక్ట్ వారిగా మెరిట్ లిస్ట్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించాలని, కటాఫ్ మార్కులు పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేయాలని, అలాగే రోస్టర్, రిజర్వేషన్ వివరాలు స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియమాక ప్రక్రియ ప్రతి దశ కూడా పబ్లిక్ డొమైన్‌లో ఉండాలని, లేకపోతే అభ్యర్థుల హక్కులను కాపాడటానికి వైసిపి పార్టీ యువజన విభాగం ప్రజాస్వామ్య పద్దతుల్లో పోరాటానికి సిద్దమని స్పష్టం చేశారు.

## ఎమ్మిగనూరు లో డిజాబుల్డ్ చాలెంజర్స్ క్లబ్ క్రికెట్ పోటీలు



**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణం లోని స్థానిక వైడబ్ల్యుసిఎస్ గ్రౌండ్ నందు 25 సం సిల్వర్ జూబ్లీ వేడుకల ను పురస్కరించుకొని జర్నలిస్ట్ లు, విద్యుతు అధికారులు మధ్య మ్యాచ్ ను డిజాబుల్డ్ చాలెంజర్స్ క్రికెట్ క్లబ్ సెక్రెటరీ మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో శ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ చాలెంజర్స్ ట్రోఫీ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా పాల్గొన్న శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల అధికారి డాక్టర్ నాగవంశీ కృష్ణ పాలొగ్గొని జర్నలిస్ట్ లకు, విద్యుతు అధికారులకు మధ్య టాస్ ఎగిరేసి ప్లేయర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు లో 25 సం, రాల సిల్వర్ జూబ్లీ వేడుకల ను పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పోటీలలో జర్నలిస్ట్ లకు, విద్యుతు అధికారులు మధ్య జరగగా జర్నలిస్ట్ లు గెలిచారు, విద్యుతు అధికారులు ఓడిపోయారు. విద్యుతు అధికారి ఏ ఇ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఓటములు, గెలుపు సహజమని అటా ఆడటం వలన మంచి ఆరోగ్యం గా ఉంటామని అయన తెలియజేశారు. జర్నలిస్ట్ లు, విద్యుతు అధికారులు, సిబ్బంది పాలొగొన్నారు.

## కానిస్టేబుల్ రామాంజనేయులకు ఉత్తమ ప్రశంస

**– జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేత**



**కౌతాళం, ఆగస్టు21, ప్రభాతవార్త :** కౌతాళం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రామాంజనేయులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రశంసించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో కానిస్టేబుల్‌కు జిల్లా ఎస్పీ ఉత్తమ ప్రశంసా పత్రం అందించారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డుల మెయింటీనెన్స్ నిర్వహణ, ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసినందుకు గానూ కానిస్టేబుల్ సేవలను మెచ్చి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రశంసతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తన సేవలను గుర్తించిన జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌కు, స్థానిక సీఐ అశోక్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మైపర్‌లో ఘనంగా వరల్డ్ ఎంటర్ప్రోవనర్స్ డే



**కర్నూలు విద్య, ఆగస్టు 21, ప్రభాతవార్త ః** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు గురువారం ఘనంగా వరల్డ్ ఎంటర్ప్రోవనర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈసందర భంగా డా.పి అంబికా రాణి, ప్రొఫెసర్ కర్నూలు డిగ్రీ కళాశాల ఎంటర్ప్రోవనర్స్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యారు ్ధలకు ఎంటర్ప్రోనర్స్ కేరియర్‌ను ఎంచుకోవడం ఎంతో ఉత్తమమని విద్యార్థులకు తెలిపారు. దానికి చేయాల్సిన కార్యచరణ గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనకు పట్టిష్ట ఏర్పాట్లు - సిఐ



**కోవెలకుంట్ల, ఆగస్టు 21,ప్రభాతవార్త :** ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నామని సిఐ హనుమంతునాయక్ చెప్పారు. గురువారము కోవెలకుంట్ల పట్టణ శివారుల్లో ఉన్నకుందూ నది వద్ద తహశీలుదారు పవన్‌కుమార్‌రెడ్డి,ఈఓ ప్రకాశ్‌నాయుడు, యస్ఐ మల్లికార్జునరెడితో కలిసి నిమజ్జన ఏర్పాట్లును సిఐ పరిశీలించారు. అక్కడ ఉన్న ముళ్లపొదలను పూర్తిగా తొలగించాలని అలాగే నది ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున చిన్న పిల్లలను వృద్దులను అనుమతించరాదని చెప్పారు. అనంతరము రేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న వల్లంపాడు వద్ద కూడా కుందూనదిలో నిమజ్జనము చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రేవనూరు యస్ఐ భూపాల్, సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్‌సి నియామకాల్లో పారదర్శకత లోపం

**– వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్**



**ఆదోని అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మెగా డిఎస్‌సి పేరుతో కూటమి ప్రభుత్వం చేపట్టిన నియామక ప్రక్రియలో తీవ్రమైన లోపాలు,పారదర్శకత లోపం చోటు చేసుకున్నాయని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ సాధారణంగా డిఎస్‌సి పరీక్షల అనంతరం మెరిట్ లిస్ట్, కేటగిరీ వారి కటాఫ్ మార్కులు ప్రకటించడం అనుసరించాల్సిన సర్వసాధారణ పద్ధతి అని అయితే ఈసారి మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి మెరిట్ లిస్ట్ ప్రకటించకపోవడం,కటాఫ్ మార్కులను పబ్లిక్ చేయకపోవడం వల్ల అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులు సబ్జెక్టు వారిగా తాము ఎక్కడ నిలిచారన్న స్పష్టత లేక కౌన్సిలింగ్‌కు సిద్ధం కాలేకపోతున్నారన్నారు. అలాగే రోస్టర్,రిజర్వేషన్‌ల అమలుపై ఎటువంటి అధికారిక సమాచారం ఇవ్వకపోవడం పారదర్శకతకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. వెంటనే జిల్లా, సబ్జెక్ట్ వారిగా మెరిట్ లిస్ట్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించాలన్నారు. నియామక ప్రక్రియ ప్రతి దశను ప్రజల ముందుంచి పారదర్శకతను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అభ్యర్థుల హక్కులను కాపాడటానికి వైసిపి యువజన విభాగం ప్రజాస్వామ్య పద్దతుల్లో ఉద్యమానికి సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.

## బ్రహ్మణ సమ్మేళన కరపత్రం విడుదల



**ఆళ్లగడ్డ, ఆగష్టు 21, ప్రభాతవార్తః** ఈనెల 24న కడపలో జరిగే బ్రహ్మణ సమ్మేళనం ఆహ్వానపత్రికను ఆళ్లగడ్డలో బ్రహ్మణ చైతన్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె పి వి సుబ్బారావు, ఆళ్లగడ్డ బ్రహ్మణ సంక్షేమ సంఘం కార్యదర్శి ఎన్ కృష్ణమూర్తి సంఘం నాయకులు పద్మనాభ శర్మలు గురువారం అవిష్కరించారు. ఈసందర భంగా బ్రహ్మణ వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కెపివి సుబ్బారావు మాట్లాడుతూ బ్రహ్మణ చైతన్యవేదిక అధ్వర్యంలో ఈనెల 24న కడప పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానంలో బ్రహ్మణ సమ్మేళనం జరుగుతుందన్నారు. బ్రహ్మణులు ఎదుర్కొనే సమస్యలపై విస్తృత చర్చ జరవనున్నామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం దూప దీపారాధనకు హామి మేరకు పెంచాలని, వేదపండితులకు ఆర్థికసహాకారం ఇచ్చారని పూజారుల వేతనాలు పెంచారని మిగిలిన వర్గాలకు చెందిన బ్రహ్మణ సమస్యల పరిస్కారం కోసం ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. ఈసమ్మేళనంను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లాలోని బ్రహ్మణ బంధువులకు ఆయన పిలుపునిచ్చారు.

## అడవిపందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

**రుద్రవరం, ఆగష్టు 21, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన రుద్రవరం సమీపంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను అడవిపందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. రుద్రవరం గ్రామానికి చెందిన రైతు మాదం చంద్రాయుడు(బన్నీ) గురువారం మాట్లాడుతూ తాను సాగుచేసిన మొక్కజొన్న పంటను అడవిపందులు దాడి చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండు ఎకరాలకు పైగా మొక్కజొన్న పంటను వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసి తీరా పంట చేతికందే సమయంలో అడవి పందులు దాడిచేసి దాదాపు అర ఎకరంలో మొక్కజొన్నను ధ్వంసం చేశాయని రైతు ఆవేదన వ్యక్తంం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి నష్టపోయిన పంటలకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలి

**– మంత్రాలయం సీఐ రామాంజులు**

**మంత్రాలయం, ఆగస్టు21, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలం, గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని మంత్రాలయం సీఐ రామాంజులు సూచించారు. గురువారం స్థానిక ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసుల అనుమతి పొందిన వారు విగ్రహం ఏర్పాటు చేసిన లింకు ద్వారా కివ్ ఆర్ కోడ్‌ను పొంది విగ్రహ మండపాల వద్ద క్యూఆర్ కోడ్ అతికించుకోవాలన్నారు. విగ్రహం ఏర్పాటు ేఏసినప్పటి నుంచి విగ్రహం నిమర్జనం వరకు ఆర్గనైజర్లదే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనం ప్రతి గ్రామంలో మూడు రోజుల్లో నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. పండగ మరియు నిమజ్జనం సమయంలో విగ్రహాల వద్ద ఎలాంటి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదన్నారు కేవలం సంప్రదాయ వాయిద్యాలు మాత్రమే అనుమతిస్తామన్నారు. వినాయక మండపాల వద్ద ఫైర్, ఎలక్ట్రికల్ భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విగ్రహం వద్ద అశ్లీల, రికార్డింగ్ డాన్సులు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదన్నారు. నిమజ్జనం రోజు రాత్రి చీకటి పడేలోపు నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. పండగ సందర్భంగా ఎలాంటి అల్లర్లు, గొడవలు చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చర్యలు తీసుకుంటామన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**– నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు – ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి**



**గడివేముల, ఆగస్టు21, ప్రభాతవార్త;** మండలంలోని వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసుల అనుమతి పొందిన వారు విగ్రహం ఏర్పాటు చేసిన లింకు ద్వారా కివ్ ఆర్ కోడ్‌ను పొంది విగ్రహ మండపాల వద్ద క్యూఆర్ కోడ్ అతికించుకోవాలన్నారు. విగ్రహం ఏర్పాటు ేఏసినప్పటి నుంచి విగ్రహం నిమర్జనం వరకు ఆర్గనైజర్లదే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనం ప్రతి గ్రామలంఓ మూడు రోజుల్లో నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. పండగ మరియు నిమజ్జనం సమయంలో విగ్రహాల వద్ద ఎలాంటి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదన్నారు కేవలం సంప్రదాయ వాయిద్యాలు మాత్రమే అనుమతిస్తామన్నారు. వినాయక మండపాల వద్ద ఫైర్, ఎలక్ట్రికల్ భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విగ్రహం వద్ద అశ్లీల, రికార్డింగ్ డాన్సులు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదన్నారు. నిమజ్జనం రోజు రాత్రి చీకటి పడేలోపు నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. పండగ సందర్భంగా ఎలాంటి అల్లర్లు, గొడవలు చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చర్యలు తీసుకుంటామన్నారు.

## చనిపోయిన విద్యార్థుల కుటుంబ సభ్యులకు ఎక్సగ్రెషియా ప్రకటించాలి



**హొళగుంద, ఆగస్టు 21, ప్రభాతవార్త :** చిగిలి లో చనిపోయిన విద్యార్థుల కుటుంబ సభ్యులకు ఎక్సగ్రెషియా ప్రకటించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఆస్పరి మండలం చిగిలి గ్రామం లో ఆరుగురు విద్యార్థులు నీటికుంటలో ఈత వెళ్లి చనిపోవడం బాధాకరం అన్నారు రాష్ట్రంలోని పెద్ద సాంఘటన అని వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలిపి విద్యార్థులు కోసం మోనం పాటించారు. అదేవిదంగా రాష్ట్రము లో మళ్ళీ ఇలాంటి సంఘటన జారకుండా ప్రభుత్వం దుష్టి పెట్టాలి విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబూ వచ్చి గ్రామం లో కుటుంబ సభ్యులను ఓదార్పు చేయాలన్నారు. ఈ కార్యక్రమం మోనేష్, శంబులింగ, మల్లి ఫల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ నియామకం తక్షణమే చేపట్టాలి

**– పేద రెడ్డి కుటుంబాల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి సహకరించండి**

**– రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి**



**ఆదోనిలీగల్, ఆగస్టు21, ప్రభాతవార ;** రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ నియామకం తక్షణమే జరగాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021లో రెడ్డి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (జీవో నం. ఎం.ఎస్ నం.6) ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్పొరేషన్ ప్రధాన ఉద్దేశం పేద రెడ్డి కుటుంబాల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి సహకరించడమని చెప్పారు. రాష్ట్రంలో రెడ్డి సమాజం 10 శాతంకు పైగా జనాభా కలిగి ఉన్నారన్నారు. దాదాపు 45 నుంచి 50 లక్షల మంది ఈ వర్గానికి చెందినవారు ఉన్ననరన్నారు. రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ పేదరికం, అవకాశాల లోపం కారణంగా అనేక కుటుంబాలు సహాయం కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. అయితే కార్పొరేషన్ ఏర్పడి చాలా కాలమైనా చైర్మన్ నియామకం జరగకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా రుణాలు ఆలస్యమవుతున్నాయన్నారు. స్వయం ఉపాధి, రుణ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. పాడి పరిశ్రమ రైతులు ఆర్థిక సాయం, రుణాలు, పశువుల సంరక్షణ పథకాలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయరంగంలోని రెడ్డి రైతులు సబ్సిడీలు, ఆధునిక పరికరాలు పొందడంలో వెనుకబడి ఉన్నారన్నారు. వెంటనే రెడ్డి కార్పొరేషన్‌కు చైర్మన్ నియామకం చేపట్టాలన్నారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

**– ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి – సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు**

**గడివేముల, ఆగస్టు21, ప్రభాతవార్త;**



అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని గడివేముల మడల అంగన్‌వాడీ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో పాత బస్టాండు నుంచి తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు వసంతమ్మ, రాములమ్మలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలన్నారు. అలాగే 2024లో 42 రోజులు ఏకధాటిగా ధర్నా చేసి తమ సమస్యలు తీర్చాలని కోరగా అప్పుడు ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కరించలేదన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు సరిగా పనిచేయడం లేదని, ఫేస్ యాప్ చేయాలంటే ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లో ఫస్ యాప్‌కు సహకరించడం లేదన్నారు. వాటి స్థానంలో కొత్తవి ఇవ్వాలని డిమాండ్ చేశరు. రాబోయే రోజుల్లో మా సమసయలన్నింటినీ వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. మండలంలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## అద్దె వాహనం కావలెను

**ఆదోని రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

ఐసిడిఎస్ కార్యాలయం కు అద్దె వాహనం కావాలని సిడిపిఓ సప్తర్నిశ బేగం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ కార్యాలయానికి అద్దె వాహనం కావాలని ఆవాహనం 2021 మోడల్ తర్వాత ఉండాలని మోటార్ వెహికల్ ఆర్.సి లైసెన్స్ పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అద్దెకు వదిలే వారు 22 నుంచి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల ఐసిడిఎస్ కార్యాలయంలో తమ పత్రాలను అందజేయాలని కోరారు వచ్చిన వారికి కొటేషన్లను తదుపరి చరణ నిమిత్తం జిల్లా కార్యాలయం పంపగలుగుతామని తెలియజేశారు

## జిల్లా పరిషత్ టెన్త్ టాపర్లకు నగదు బహుమతులు

**: స్వాతంత్య్ర సమరయోధులు వెంకట్ రెడ్డి జయంతి సందర్భంగా బహుమతులు అందజేత.**

**పెద్దకడబూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు శ్రీ, శే , అయ్యప్ప గారి వెంకట్ రెడ్డి 115 వ జయంతి సందర్బంగా జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి టాపర్లకు నగదు ప్రశంస పత్రాలను గురువారం ఆయన మనవడు తి వెంకటరెడ్డి అందజేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు టెన్త్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచి మొదటి రెండు మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 5016 ,3016 , 2016 , నగదు మరియు ప్రశంస పత్రాలను అందజేశారు అనంతరం డాక్టర్ రాజేశ్వరి చేత ధ్యాన్యం, విద్యా నైతిక విలువలు ఆరోగ్యం ఆహారం గురించి విద్యార్థులకు వివరించారు ఉన్నత చదువులు చదువుకొని సొంత గ్రామాలకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 2 వేల టన్నుల యూరియా సరఫరా చేయాలి

**– రైతు సంఘం నాయకుల డిమాండ్**



**కౌతాళం రూరల్, ఆగస్టు21, ప్రభాతవార ;** కౌతాళం మండలానికి 2 వేల టన్నుల యూరియాను సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ఏడీకి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల ఇబ్బందులను అధికారులు, ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులకు అందుబాటులో యూరియా ఉంచా లన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, హనుమంతరెడ్డి, వీరారెడ్డి, కౌతాళం మండల కార్యదర్శి బి.ఈరన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.లింగన్న, తిక్కన్న పాల్గొన్నారు.

## దేశభక్తి నర నరాల్లో ఉన్న వ్యక్తి ప్రకాశం పంతులు

**–వీసీ ఆచార్య వి వెంకట బసవరావు**

**కర్నూలు విద్య, ఆగష్టు 21, ప్రభాతవార్తః**



దేశ భక్తి నర నరాల్లో ఉన్న వ్యక్తి టంగుటూరు ప్రకాశం పంతులు అని ఆయన ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులకు స్పూరిగా నిలిచారని క్లస్టర్ విశ్వవిద్యాలయం ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్శిటి సాహితీ సదస్సు ఆధ్వర యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకల సందర్బంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ మాన్యువల్‌ను వీసీ ఆచార్య వి వెంకట బసవరావు, రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ విడుదల చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్ర చదివితే మనం కూడ అలా జీవించాలనే ధైర్యం వస్తుందని విద్యార్థులకు తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు సిఎంగా ప్రమాణస్వీకారం కర్నూలు జిల్లాలో చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్టర్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరయోధుడే కాదు బహుముఖ ప్రజ్ఞాశాలి. గాడిచెర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కల్కూర మాట్లాడుతూ ప్రకాశం పంతులు బాల్యం నుంచే పోరాటపటిమ ఉన్న వ్యక్తి అని ఆయన పేదవారికి ఉచితంగా న్యాయసలహాలు ఇచ్చేవారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి, కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి, సిల్వర్ జూబ్లి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బిఆర్ ప్రసాద్‌రెడ్డి, మానవశక్తి పరిశోధన కేంద్రం వ్యవస్థాపకులు మన్సూర్ రహమాన్, డీన్‌లు అక్తర్ భాను, నాగరాజు శెట్టి, మహమ్మద్ వహిద్ అధ్యాపకులు ఫమిదా, ఎల్లకృష్ణ పాల్గొన్నారు.

## మహిళా సాదికారతకు చేయూత ఉచిత బస్సుప్రయాణం



**కోవెలకుంట్ల, ఆగష్టు 21, ప్రభాతవార్త ః** అదికారము చేపట్టిరనప్పటి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తెలుగు దేశంప్రభుత్వం అమలు చేస్తుందని సూపరు సిక్సులో బాగమే మహిళా సాదికారత చేతనివ్వడానికి ఉచిత బస్సు ప్రయాణము పథకము చేపట్టిందని రాష్ట్ర తెలుగు పార్టి కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. గురువారము అయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ మా కూటమి ప్రభుత్వం ఏది చేసిన ప్రణాళిక బద్దంగాఅమలు చేస్తుందన్నారు. అగస్టు 15వ తేదిన ప్రారంబించిన ఉచిత బస్సు పథకము సూపరు సిక్సులో బాగంగా అమలు చేయడముతో మహిళ్ల ఆర్థిక సౌలభ్యం ఎంతో పెరిగిందన్నారు. నిత్యము ఇతర ప్రాంతాలకు కూలీ నాలీ చేసుకోవడానికి వెళ్లు మహిళలకు ఎంతో దోహదపడుతుందన్నారు,

## విద్యార్థుల సరైన సమయవేళలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**– పీడీఎస్ఓ ఆదోని డివిజన్ సెక్రెటరీ శివ డిమాండ్**



**ఆదోనిలీగల్, ఆగస్టు21, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థుల సమయవేళలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని పీడీఎస్ఓ ఆదోని డివిజన్ సెక్రెటరీ శివ డిమాండ్ చేశారు. గురువారం ఆదోని డిపోలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మల్లికార్జునను కలిసి వినతి పత్రం అందించారు. పీడీఎస్ఓ ఆదోని డివిజన్ సెక్రెటరీ శివ ఆట్లాడుతూ ఆదోని నుంచి దొడ్డనకేరి ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన బస్సు విద్యార్థులకు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో కూడా దాదాపు రాత్రి 8 గంటలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల పాఠశాలలు, కళాశాలల సమయవేళలకు బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆర్టీసీ డిపో ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. పీడీఎస్ఓ డివిజన్ నాయకులు రాజు, కేశవ, గోవిందు, తిరుమల, గౌస్‌బాషా, రఘు, రాజు, కార్తీక్, బాలికలు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**పాములపాడు రూరల్, ఆగష్టు 21, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని చెలిమిల్ల, ఇస్కాల, పాములపాడు గ్రామాల్లో నీట మునిగిన పంటలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ పుల్లి బాయ్, డాక్టర్ నసిరుద్దిన్‌లో మండల వ్యవసాయశాఖ అధికారి మహేశ్వర్‌రెడ్డితో కలిసి పంటలను పరిశీలించారు. మండలంలో దాదాపు 380 ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు అంచనా వేశామని తెలిపారు. ఈనివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. చెల్లిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, రైతు సంఘం నాయకులు సామన్న, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలను అకస్మికంగా తనిఖీచేసిన మానిటరింగ్ అఫీసర్ సలీం బాష

**పాములపాడు రూరల్, ఆగష్టు 21, ప్రభాతవార్తః**



పాములపాడు ఆదర్శపాఠశాలను గురువారం రాష్ట్ర ప్రభుత్వ అసిస్టెంట్ అకాడమి మానిటరింగ్ అఫీసర్ సలీం బాష అకస్మికంగా తనిఖీచేశారు. విద్యార్థుల పుస్తకాలు, యూనిఫాం, హోం వర్కు, పరీక్ష పత్రాలు పరిశీలించారు. విద్యార్థులు చదువులో ఎలా ఉన్నారని ప్రశ్నించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం రుచిగా ఉందాల లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం ఇస్తున్నారా లేదా అనిప్రశ్నించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించినట్లయితే ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రోత సహించి మరింత సహకారం అందిస్తున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగ రవీ ంద్ర పాల్గొన్నారు.

## రైతుసేవా కేంద్రం తనిఖీ

**మంత్రాలయం, ఆగస్టు21, ప్రభాతవార్త;**



మండలంలోని సూగూరు, మంత్రాలయం గ్రామాల్లో ఉన్న రైతుసేవా కేంద్రాలను గురువారం తహసీల్దార్ రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుసేవా కేంద్రాల పనితీరును పరిశీలన చేశారు. కేంద్రాల్లోని రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాల ద్వారా ఎంత మొత్తంలో రైతులకు యూరియాను పంపిణీ చేశారో అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. వీరి వెంట ఏఈఓ తిరుమలరెడ్డి ఉన్నారు.

# యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**– కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**

**వెల్దుర్తి,ఆగస్టు21,ప్రభాతవార్త :** యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు.మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి రైతుసేవాకేంద్రాన్ని గురువారం జిల్లాకలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.యూరియా పంపిణీకి సంబంధించిన రికార్డులను జిల్లాకలెక్టర్ పరిశీలించారు.ఎన్ని బస్తాల యూరియా ఈ గ్రామానికి అవసరమవుతుందని జిల్లాకలెక్టర్ మండల వ్యవసాయాధికారిని ఆరా తీయగా ఇంకా 300 బస్తాల యూరియా ఈ గ్రామానికి అవసరమని తెలిపారు.యూరియా వచ్చిన వెంటనే ఈ గ్రామానికి పంపించాలని ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా రైతులకు సజావుగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యయసాయాధికారి అక్బర్‌బాషను ఆదేశించారు. ఇప్పటివరకు మండలంలో ఎంత వరకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తయ్యిందని అడుగగా దాదాపు 2వేల ఎకరాలకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తయ్యిందని ఏఓ సమాధానమిచ్చారు.రోజుకు 50 ఎకరాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్నామని వ్యవసాయాధికారులు జిలా ్లకలెక్టర్‌కు వివరించారు.సెప్టెంబర్ 15లోగా ఈక్రాప్ బుకింగ్ పూరి ్త చేయాలని జిల్లాకలెక్టర్ వ్యవసాయాధికారిని ఆదేశించారు.ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన జిలా ్ల తెదేపా నాయకులు సుబ్బరాయుడు, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ జిల్లాకలెక్టర్‌తో మాట్లాడుతూ వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై వెల్దుర్తి మండలంలోని సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులతో తీర్మానం చేసి మిమ్మల్ని కలుస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి,తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్ కుమార్, మండల వ్యవసాయాధికారి అక బ్బర్‌బాష, సిబ ్బంది ప్రమీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వెల్దుర్తిలో ప్రమాదవశాత్తు గ్యాస్‌లీకై భార్యభర్తలకు గాయాలు

**- 108 అంబులెన్స్‌లో కర్నూలుకు తరలింపు..**





**వెల్దుర్తి,ఆగస్టు21,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో డోన్ వైపున జాతీయరహదారి ప్రక్కన ఈద్గా వద్ద పట్టణానికి చెందిన యేసురాజు,సుకన్యలు మొబైల్ క్యాంటీన్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. రోజువారి లాగే వారి ఆటోను గురువారం హైవే వద్దకు తీసుకెళ్లి టిఫిన్‌ను గ్యాస్‌స్టవ్‌పై సిద్ధం చేసుకుంటున్నారు.అయితే ప్రమాదవశాత్తు గ్యాస్‌పైప్ లీక్ అయి మంటలు పెద్దగా వ్యాపించి భార్యభర్తలకు ముఖం,చేతులు,కాళ్లకు కాలిన గాయాలు అయ్యాయి.వీరిని సమీప వాసులు వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు. వైద్యులు వీరికి వైద్యసేవలు అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు.వీరిని 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్యాస్‌పైప్ లీక్‌కు గల కారణాలు తెలియాల్సి ఉంది.వీరిని అక్కడి వైద్యులు వైద్యసేవలు అందిసు ్తన్నారు.



## కానిస్టేబుల్ చంద్రశేఖర్ చూపిన చొరవ అభినందనీయం

**– జిల్లా ఎస్పీ**



**మహానంది, ఆగష్టు 21, ప్రభాతవార్తః** విధి నిర్వహణలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ చూపిన చొరవ అభినందనీయమని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. గతవారం మహానంది ఆలయానికి వచ్చిన భక్తులు చిన్నారిని కారులో పెట్టి దర్శనార్థం వెళ్లిన సమయంలో ఊపిరాడక కొట్టుమిట్టాడుతుండగా చంద్రశేఖర్ కారు అద్దాలు పగలగొట్టి ప్రాణాలు కాపాడారు. దీంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనను అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.

## నేడు అమ్మవారికి ప్రత్యేక అలంకారం



**మహానంది, ఆగష్టు 21, ప్రభాతవార్తః** నేడు కామేశ్వరీదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేస్తున్నట్లు వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు, శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో ఈవో శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు వివిధ రకాల పండ్లతో అమ్మవారికి అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ ్యలో పాల్గొని శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**– సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి**



**పాములపాడు రూరల్, ఆగష్టు 21, ప్రభాతవార్తః** ప్రజలు వినాయకచవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం పాములపాడు పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పండుగలు గ్రామాల్లో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక కమిటీ పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహం పెట్టాలనుకునేవారు పోలీస్ వారితో అనుమతి తీసుకోవాలన్నారు. డీజేకు అనుమతులు లేవన్నారు. విగ్రహాల వద్ద విద్యుత్ తీగలు, ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జనం రోజు పోలీస్ వారి నిబంధనలు పాటించాలని తెలిపారు. ఏవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలుంటాయన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**ఆలూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త** మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటుచేసుకునే వారు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. గురువారం ఆయన విగ్రహాలు ఏర్పాటుచేసే వారితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎపి పోలీసుశాఖ ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ప్రారంభించిందన్నారు. మండల నిర్వాహకులు ఈ వెబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలన్నారు. అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసకున్న తర్వాత సంబంధిత పోలీసు అధికారి మండప స్థలాన్ని తనిఖీ చేసి నిబంధనలప్రకారం క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతరపత్రాన్ని(ఎన్‌ఓసి)జారీచేస్తారన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటుచేసే వినాయకమండపాలకు మాత్రమే ఈ అనుమతులు తప్పనిసరి అన్నారు. ఉత్సవాలను సురక్షితంగా,పారదర్శకంగా నిర్వహించడానికి ఉద్దేశించబడినదని ఎస్ఐ తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా జరుపుకోండి

**: ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్**

**ఆత్మకూరు,ఆగష్టు21,ప్రభాతవార్త:** సంప్రదాయ పండుగలను మైనార్టీలు, హిందువులు అన్ని సామాజిక వర్గాల ప్రజలు అన్నతమ్ముల లాగా కలసిమెలసి పండుగలు నిర్వహించుకోవాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎంటిఆర్ ఫంక్షన్ హాల్‌లో అన్ని కులమతాలతో శాంతి యువత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామాంజి





నాయక్ మాట్లాడుతూ ఈనెల జరగబోయో వినాయక ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకునే విదంగా ముందుండాలని వివరించారు. పండుగలు జరిగేటప్పుడు అందరు కలసి కట్టుగా ఉండాలన్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతి యుతంగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో ఉత్సవాలను నిర వ్హహించుకోని వినాయక చవితి పండుగను పెద్దఎత్తున్న గణనాదుడుకి హారతులు ఇవ్వాలని వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విదంగా అల్లరులు సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ పరిధిలో పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలతోనే వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలో జరగబోయో వినాయక చవితి పండుగను అన్ని సామాజిక వర్గాల ప్రజలు భక్తులు గణనాదుడి ఆశీస్సులు తీసుకునే విదంగా పండుగ వాతవరణం జరుపుకోవాలని వివరించారు. భక్తులు తమ మొక్కులు తీరు ్చకున్న తర్వాత నిమర్జన వేడుకలకు భారీ ఊరేగింపు కొనసాగించే వినాయక ఉత్సవ కమిటి నిర్వహకులు బాద్యతగా వ్యవహరించాలన్నారు. హిందువులు, మైనార్టీలతో పాటు అన్ని కులమతాలకు అతీతంగా పండుగలను నిర్వహించుకోవాలనదే తమ ద్యేయమన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, తహశీల్దార్ రత్నరాధిక, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎక్సైంజ్ సిఐ ఇరిగెల మోహన్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి, హిందువులు, మైనార్టీ సోదరులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేరు వేరుగా మట్టి ఖర్చులకు రూ.లక్ష 20వేలు

**ఆస్పరి, ఆగష్టు 21,ప్రభాతవార్త:** ఈతకు వెళ్ళి నీటి కుంటలో ప్రమాదవశాతు పడి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తెలిపారు. గురువారం మండల పరిధిలోని చిగలి గ్రామంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను వీరభద్రగౌడ్, కోట్ల సుజాతమ్మ వేరు వేరు వేరుగా మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన ఆరుగురు విద్యార్థులు శశికుమార్, మహబూబ్, సాయికిరణ్,కిన్నెరసాయి, భీమా, వీరేంద్రల మట్టి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్క విద్యార్థికి రూ.10 వేలు చొప్పున వారు విడివిడిగా రూ.లక్ష 20వేలు అందజేశారు. అనంతరం నీటి కుంటను పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కూలీనాలి చేసుకొని జీవనం చేసుకునే కుటుంబ చిన్నారులు మృత్యువాత పడడం చాలా భాధాకరమన్నారు. జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, ఎంపిటిసి రహింతుల్లా, మాజీ ఎంపిటిసియల్లప్ప, నెట్టెప్ప, కొంకా మధు, యూత్ నాయకులు సతీష్‌కుమార్,మేకల రంగనాథ్, రాజ్‌కుమార్, మహేష్, యుగంధర్, లక్ష్మన్న, ఈరన్న, దేవరింటి కృష్ణ, స్థానిక నాయకులు ప్రభాకర్ నాయుడు, మల్లేష్, వేణు, తలారి సిద్దూ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

**నందికొట్కూరు,ఆగష్టు 21,ప్రభాతవార్త:** బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ నెల 27న వినాయచవితి పండుగ సంధర్భంగా మండపాలలో వినాయ విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పని సరిగా శాంతిభద్రతల దృష్ట్యా పోలీసు నిభంధనలు పాటించాలని రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం తెలిపారు. గురువారం బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ ఆవరణంలో వినాయక మండపాల నిర్వాహాకులతో రూరల్ సి.ఐ. సుబ్రమణ్యం, ఎస్సై తిరుపాలు సమావేశం నిర్వహించారు. ఈ సధర్భంగా వారు మాట్లాడుతు మండపాలు ఏర్పాటుకు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్‌సైట్ గణేష్‌ఉత్సవ్ నెట్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని నమోదు అయిన వాటిని పరిశీలించి సక్రమంగా ఉంటే అనుమతి ఇస్తామని తెలిపారు. అనుమతి ఇచ్చిన తరువాత విగ్రహా కమిటీ వారు ఆన్‌లైన్ నందు క్యూఆర్‌కోడ్ ప్రింట్ తీసి మండల పాల వద్ద ఉంచాలన్నారు. అలాగే సిసి కెమరాలు, మండపం వద్ద రాత్రులందు కమిటీ నిర్వాహాలు ఉండాలన్నారు. తప్పని సరిగా ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు సహాకరించాలని, మండపాల వద్ద డిజేలు పెట్టి ఎవరికి ఇబ్బది కలిగించరాదని, నిమజ్జనానికి చిన్న పిల్లలు, వృద్దులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని వారు తెలిపారు.



# అటవీశాఖ అధికారులపై.. ప్రజా అగ్రహాం

- : ఎంఎల్ఏ దాడి ఘటనను సమర్ధిస్తు సోషల్ మీడియాలో కామెంట్‌లు
- : అటవీశాఖ అధికారుల దాడులు వేదింపులపై వెలువెత్తిన ఆరోపణలు
- : చెంచులకు, సామాన్యులకు అటవీశాఖ అధికారుల నుంచి వేదింపులే
- : గంటల తరబడి భక్తులను రోడ్లపైనే నిలబెట్టడం అటవీశాఖ నైజం

**ఆత్మకూరు,ఆగష్టు21,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని అటవీశాఖలో నివశించే చెంచు గిరిజనులకు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆశాఖ అధికారుల నుంచి నిత్యం అక్రమ కేసులు, పర్యావరణం, వన్యప్రాని సంరక్షణ అంటూ అక్రమ దోపిడిలకు పాల్పడుతున్న ఆశాఖ అధికారుల తీరుపై నియోజకవర్గ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఆశాఖ అధికారులపై తీవ్రమైన విమర్శలు, ఆరోపణలు చేస్తున్న శివభక్తాదులు, వాహనదారులు అని చెప్పవచ్చు. శ్రీశైలం దర్శనంకు వెళ్లాలంటే ముందుగా అటవీశాఖ అధికారులను దర్శనం చేసుకోక తప్పడం లేదు. తెలంగాణ రాష ్ట్రం నుంచి నియోజకవర్గంలోని అడుగు పెట్టే మొదటనే టోల్గెట్ పేరుతో భక్తుల నుంచి కాసులు కురుపించాల్సిందే. పొరపాటున చెప్పిన సమయంల ఆలస్యం అయిదంటే భక్తులు, వాహనదారులు రోడ్లపైనే సమయం వరకు వేచిచూడాల్సిందే. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు రాత్రి వేళ సమయంలో రోడ్లపై ఆర్‌టిసి బస్టాండ్‌లోనే విడిది గదులుగా మారుతున్నాయి. ఈ విషయాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకోని దేశంలోనే ఎంతో ప్రసిది గాంచిన శ్రీశైల శైవ క్షేత్రానికి భక్తులకు 24గంటలు అనుమతులు ఇచ్చే విదంగా ఎందుకు చొరవ తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. తిరుమతి తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయానికి నిత్యం రదీ ్దగా వెళ్తున్న భక్తాదులతో పాటు వాహనదారులు అధికంగా ఉంటున్నారు. రాష్ట్రంలోనే శ్రీశైలం 2వ స్థానంలో నిలిచింది. అలాంటి పుణ్యక్షేత్రానికి భక్తాదులకు ఎందుకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదు అనే ప్రశ్న నియోజకవర్గ ప్రజలకు, శివస్వామి భక్తులకు నిలచింది. అటవీశాఖలో అధికారులు తమకు తామే టోల్గెట్‌లను 4 ఏర్పాటు చేసుకోని శ్రీశైల మహక్షేత్ర సందర్శిత భక్తుల వద్ద నిర్భయంగా డబ్బులు వసూలు చేయడాని ఏమంటారు...? అదే విదంగా వసూలు చేసిన డబ్బును దేని కోసం వినియోగిస్తున్నారు..? పాలధార, పంచాదార, సాక్షిగణపతి, ప్రదేశాల వద్ద అసహ్యకరమైన వాతవరణాన్ని ఏర్పార్చడమే కాక వారంతపు రోజులో శ్రీశైలం, పాతాళగంగ డ్యామ్ మద్యన కలిగే ట్రాఫిక్ జామ్‌లకు మూలకారకులు ఎవరు, శ్రీశైలం టోల్గెట్ ప్రాంతం మాది అంటూ అటవీశాఖ అధికారులు భయోత్పాతాన్ని సృష్టిస్తూ విపరిత చర్యలకు పూనుకోవడాన్ని ఏ కోణంలో చూడాలి. శ్రీశైలం – దోర్నాల మద్యన ప్రయాణం చేసే స్థానిక యాత్రికులను అతివేగం పేరుతో ప్లాస్టిక్ బాటిళ నేపంతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అటవీశాఖ అధికారులు అని చెప్పవచ్చు. తుమ్మల బైలు, చింతల గూడెలలో చర్చి నిర్మాణాలకు అనుమతి ఇచ్చింది ఫారెసు అధికారులు కాదా చింతల గూడెంలో రామాలయ నిర్మాణం అడ్డుకోవడాని ఏమాంటారు, చిన్నారుట్ల దగ్గర ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద అటవీశాఖ నిర్భంద చర్యలు ఎందుకు, ఫారెస్టు అధికారులు అడవులోకి మేము రాజులం అనుకుంటూ అడవులో జీవిస్తున్న చెంచు గిరిజనుల పట్ల శ్రీశైలం, సున్నిపెంటలో ఉన్న స్థానికులతో అటవీకంగా ప్రవరిస్తు ఎంఎల్ఏపై కక్ష్యసాధింపు దోరణితో లోపల ఒకటి పెట్టుకోని బయటకు మరోకటి చేస్తున్న అటవీశాఖ అధికారుల తీరుపై ప్రజా అగ్రహాం వ్యక్తం చేస్తుంది. ఎంఎల్ఏ దాడి ఘటన సమర్దిస్తు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తూ అటవీశాఖ అధికారుల దాడులు, వేదింపులపై వెల్లువెత్తిన ఆరోపణలు ఆశాఖకే దక్కాయని చెప్పవచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధికి అటవీశాఖ అధికారులు అడుగడుగున ఆటంకాలు చెబుతూ ప్రభుత్వ పాలనకు అడ్డుచెబుతున్న అటవీశాఖ అధికారులపై గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణం, రూసుం పేరుతో భక్తుల నుంచి నిలువు దోపిడి చేస్తూ టోల్గెట్ పేరులతో రాత్రి, పవలు తేడా లేకుండా దోచుకుంటున్నారు. కాసులు ఇస్తే ఎవరినైనా ఎప్పుడనైనా అనుమతులు ఇస్తూ పంపిస్తున్నా అటవీశాఖ తీరు మారడం లేదు. చెంచులకు సామాన్యులకు నిత్యం వేదింపులే తప్పడం లేదు. ప్రస్తుతం అటవీశాఖలో జరుగుతున్న టోల్గెట్‌ల దోపిడిని నివారించాల్సిన కూటమి ప్రభుత్వం కనిపిస్తుందో లేదో తెలియని పరిస్థితి. ఎవరైనా ఆ శాఖలో జరిగిన తప్పులను ప్రశ్నిస్తే వెంటనే అక్రమ కేసులు బనాయించే విదంగా ఆశాఖ ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపధ్యంలోనే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని టార్గెట్ చేసి అటవీశాఖ అధికారులు కక్షసాధింపు దోరణితో అక్రమ కేసులపై ప్రజా అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి కూటమి ప్రభుత్వంలో అన్ని శాఖల అధికారులు కలసి కట్టుగా పనిచేస్తేనే ఆ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. కొన్ని శాఖల అధికారులు అభివృద్ధికి సహకరించకపోతే ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుంది. పెద్దపులి పేరుతో అడవిలో తిరిగే వాహనదారుల నుంచి భక్తుల వరకు నిలువు దోపిడి చేయడం అటవీశాఖకే దక్కిందని నియోజకవర్గ ప్రజలు విమర్శలు చేయడం విశేషంగా మారింది.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు 50 లక్షలు..

## ఆర్థిక సహాయం అందిచాలి

**: బి.గిడ్డయ్య.. సిపిఐ జిల్లా కార్యదర్శి**

**కర్నూలు ఆగష్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఆరుగురు విద్యార్థులు నీటి కుంటలో పడి మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థులు,చిన్నారులు ఎంతో భవిష్యత్తు ఉన్నవారు ఈత కోసం వెళ్లి కుంటలో మునిగిపోయి మృతి చెందడం ఆ కుటుంబాలకు తీరని లోటని, పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షలు ఆర్థిక సాయం చేసి ఇవ్వాలని,ఆదుకోవాలని బి.గిడ్డయ్య ప్రభుత్వాన్ని కోరారు

## గణేష్ ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేసుకుందాం

**ఆదోని ఆగష్టు 21 ప్రభాతవార్త :** ఆదోని పట్టణ గణేష్ ఉత్సవాలును ఈ నెల 27వ తేది నుండి 31వ తేది వరకు జరిగే ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేసుకుందామని గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు వేణు గోపాల్ గారు అన్నారు. గురువారం ఆదోని పట్టణ స్థానిక విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో ఆదోని గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవ సమితి సభ్యులు ఎగ్గటి ప్రతాప్, కునిగిరి నీలకంఠ, బసవన్నా గౌడ్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందామని, వినాయక నిమజ్జనం రోజున ప్రభుత్వ అధికారుల సహకారంతో రూట్ విషయం మరియు కరెంటు సమస్యలు లేకుండా ఉత్సవాలు జరుగుతాయని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి ప్రకాష్, మారుతీ రావు, ఆంజనేయలు, ఈరన్న , గోవిందా రావు, నాగరాజు గౌడ్, ఉపేంద్ర, శ్రీనివాస్, అంజయ్, శ్రీకాంత్, కాశి, మహాదేవ, వీరేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్



**కౌతాళం, ఆగస్టు21, ప్రభాతవార ;** మండలంలోని రైతులకు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న సందర్భంగా రైతు సేవా కేంద్రాలను తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రంలోని యూరియా నిల్వలు, ఇప్పటివరకు రైతులు పంపిణీ చేసిన వివరాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా కృత్రిమంగా యూరియాను కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తుందని, అవసరమైన రైతులకు యూరియాను సక్రమంగా అందించాలన్నారు. ఈయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

**– ఎస్ఐ మారుతి**



**హాలహర్వి, ఆగష్టు21, ప్రభాతవార్త;** హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హాలహర్వి ఎస్ఐ మారుతి హెచ్చరించారు. గురువారం హాలహర్విలో ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే రూ.500 జరిమానా విధిస్తామన్నారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సీ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన ఏపి ట్రైబల్ ఫెడరేషన్ కార్యదర్శి

**నంద్యాల హాస్పటల్,ఆగష్టు 21,ప్రభాతవార్త:** రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఏపి ట్రైబల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గోస్పాడు ఎరుకల రాజేశ్వరమ్మ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో పూలమాల వేసి ఘనంగా సత్కారించారు. ఈ సంధర్భంగా ఆమె గిరిజనుల సమస్యలను మంత్రికి వివరించారు. కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు అంతా మంచిగా జరుగుతుందని బావిస్తున్నామని,గిరిజన పిల్లల భవిషత్తుకు ప్రభత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మంత్రి స్పంధిస్తూ గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజేశ్వరమ్మ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల పట్ల మంత్రి అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగలక్ష్మి, పి.లక్ష్మిదేవి, ఎన్.ఐ.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

